# ప్రభుత్వ జీవో 30 ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా





**కావలి పెన్ పవర్ – జూన్ 16**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం పట్టణంలో ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి 150 గజాల స్థలం క్రమబద్ధీకరించాలని ఇల్లు లేని నిరపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం, కాలనీ నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించరు. అనంతరం ఆర్డీఓ వంశీ కృష్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 30 తీసుకొచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రభుత్వ స్థలాలలో 25 నుండి 30 సంవత్సరాలకు పైబడి వైకుంటపురం, చెరువు సంఘం, వెంగళరావు నగర్, తుఫాన్ నగర్ మరికొన్ని ప్రాంతాలలో పేదలు నివాసం ఉంటున్నారని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఒక జీవో వస్తుందని ఆ జీవోలు పేదలకు ఉపయోగపడటం లేదని అన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన రియల్ ఎస్టేట్ డబ్బులు ఉన్నవారికి ఉపయోగపడుతున్నాయి తప్ప పేదలకు ఉపయోగపడటం లేదని అందుకు నిదర్శనం కావలి పట్టణంలో నివసించే పేదలేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు స్థలం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని ఇప్పటివరకు ఇంటి స్థలాలు పేదలకు ఇవ్వలేదని అంతేకాకుండా జగనన్న ఇల్లు నిర్మాణాలు ఆగి ఉన్నాయని ఆ నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రకరకాల సాకులతో అపార్ట్మెంట్ టిడ్కో ఇల్లు ఇంకా ఇవ్వాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ కొరకు తీసుకొచ్చినా జీవోను కచ్చితంగా పేదలకు ఉపయోగపడేటట్లు చూడాలని పేదలు నివసించే ప్రాంతాలకు అనేక కారణాలు చెబుతూ అధికారులు పేదలకు పట్టాలు ఇవ్వకుండా కాలనీలు కట్టించకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదల నివాసం ఉంటున్న ప్రాంతాల్లో 150 గజాల స్థలం క్రమబద్ధీకరించాలని అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇచ్చి గృహాలకు ఐదు లక్షలు వంతున రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, స్థల క్రమబద్ధీకరణ, నిలిచిన జగనన్న ఇల్లు, టిట్కో ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని అలా జరగని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి తిరు పాలు, వై. కృష్ణమోహన్ బి. కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు ఎం. రమణయ్య, బంగారయ్య, బి. రమణయ్య వి. బాబురావు మహిళా నాయకులు ఎం. శైలజ, మల్లీశ్వరి తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# రాష్ట్రపతి బంగారు పతక గ్రహీత అంబటి నటరాజ్ కు సత్కారం



**కావలి పెన్ పవర్ – జూన్ 16**

161 సార్లు రక్తదానకర్త, రాష్ట్రపతి బంగారుపతక గ్రహీత, తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్ ను కావలి రెడ్ క్రాస్ భవనంలో ఘనంగా సత్కరించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాల సందర్భంగా, లయన్ అంబటి నటరాజ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి, కావలి వారి అనుభవాలు ద్వారా కావలి రెడ్ క్రాస్ టీం కు ప్రేరణ కల్పించే ప్రయత్నం చేశామని కావలి రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రపంచ రక్తదాన దినోత్సవాల సందర్భంగా అవార్డులు సాధించిన టీం సేవియర్స్, ఐయంఏ, విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు రెడ్ క్రాస్ రక్తకేంద్రం నిర్వాహకులను అభినందించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, తనకు గత 30 సంవత్సరాలనుండి నటరాజ్ తో పరిచయం ఉందని, భారీ రక్తదాన శిబిరాల నిర్వహణలో అత్యంత అనుభవం కలిగినవారని అన్నారు. 2006 వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్రమంత్రి కె ఈ కృష్ణమూర్తి సోదరుడు కె ఈ ప్రభాకర్ జన్మదినం దాదాపు కర్నూల్ లో 6500 మందితో రక్తదాన శిబిరం నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించారని వివరించారు. ఈ సందర్భంగా లయన్ అంబటి నటరాజ్ మాట్లాడుతూ, తాను 2022-23 సంవత్సరంనకు గాను రాష్ట్రపతి ద్రౌపతి మర్ము నుండి బంగారు పతాకం స్వీకరించానని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మిగతా రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ లతో పోల్చుకుంటే కావలి సబ్ అన్నీ సేవా కార్యక్రమాలలో ముందుందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సలహా మేరకు తనలాంటి రక్తదాతలను తయారు చేయాలని అనుకుంటే ఎక్కువ సార్లు రక్తదానం చేసినవారు కావలిలో ఎక్కువమంది ఉన్నారని అన్నారు. వారందరికీ తన సహకారం, గుర్తింపు అందిస్తానని అన్నారు. రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు నటరాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ బ్రిజిత, నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి,కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, యన్ ప్రణీత్, గొట్టిపాటి మనోరమ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ టి రమ్య, యం జమున తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన శానం హరి.



**కావలి పెన్ పవర్ – జూన్ 16**

కావలి పట్టణంలోని వెంగల్ రావు నగర్ లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో సోమవారం స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానం హరి చేతుల మీదుగా విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శానం హరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు టెక్ట్ బుక్కులు, నోట్స్ లు, షూస్, బ్యాగ్, యూనిఫామ్, తో పాటు విద్యార్థులకు అవసరమైన వస్తువులను ఉచితంగా అందిస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాద్యంలో మంత్రి నారా లోకేష్, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్య అభివృద్ధి మనకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13,000 వేలు చొప్పున నగదును కూడా విద్యార్థి తల్లుల అకౌంట్ లో జమ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్, కావలి క్యాంపస్‌లో “యోగాంధ్ర”

**వెంకటాచలం, (పెన్ పవర్) జూన్ 16**

విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్, కావలి క్యాంపస్‌లో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో “యోగాంధ్ర” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస్ రావు, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ....... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకుంటున్న చర్యలు ప్రతి ఒక్కరికి తెలియజేయడం అవసరం. ఆరోగ్యంతో పాటు యోగ సాధన ద్వారా శారీరక, మానసిక శాంతి పొందవచ్చు” అని చెప్పారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ సునీత మాట్లాడుతూ...... “జీవితంలోని ప్రతి దశలో యోగాకి ప్రత్యేక స్థానం ఉంది. ఇది మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, ఒత్తిడిని తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. తర్వాత ప్రఖ్యాత యోగ ట్రైనర్ మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి స్వర్ణలత నేతృత్వంలో విద్యార్థులకు వివిధ యోగాసనాల శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి. శ్రీనివాస్ మరియు డాక్టర్ ఎం. సుశీల నిర్వహించారు. క్యాంపస్ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఈ ఏడాది కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.



# ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టండి.

## ఆర్.డి.ఓ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థులు తల్లిదండ్రులు.

**కావలి పెన్ పవర్ – జూన్ 16**

ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని,, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ కి వినిత పత్రాన్ని అందజేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు రకరకాల దోపిడిని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకపోవడాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్డీఓ కి తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం స్థానిక విద్యాశాఖ అధికారులతో కూడిన గవర్నింగ్ బాడీ మాత్రమే ఫీజులను ఖరారు చేయాలని అలా ఖరారు చేసిన ఫీజులను ఆయా స్కూల్లో డిస్ప్లేలో పెట్టాలని అన్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలో ఉండగా ఎక్కడ అమలు



కావడం లేదని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో నోట్ బుక్స్ ,యూనిఫాంలు, అమ్మకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రుల చేత బలవంతంగా కొనిస్తూ వేల రూపాయలు వసూలు చేస్తున్నారు అన్నారు. ఇవి కొన్నిచోట్ల స్కూల్ ఫీజు తో సమానంగా ఉంటున్నాయని అన్నారు. ఫెస్టివల్స్, ఫేర్వెల్ ఫంక్షన్స్ పేరుతో తల్లిదండ్రుల దగ్గర నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఫెస్టివల్స్ కి ఫేర్వెల్ ఫంక్షన్లకి మేము రామని చెప్పిన కూడా తల్లిదండ్రుల దగ్గర్నుంచి ఈ రకం ఫీజులు వసూలు చేస్తూనే ఉన్నారు అన్నారు. విద్య హక్కు చట్టం అమలు కావడం లేదు. పేదలకు 25 శాతం సీట్లు ఇవ్వాలని ఉన్న అమలు కావడం లేదు. విలేకరులకి ఫీజు రాయి కూడా అమలు జరగడం లేదు అన్నారు. తక్షణమే ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే. మహేంద్ర, జి. కాలేషా, సురేష్, తిరుపతి స్వాములు, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జే.వి.వి. ఆధ్వర్యంలో సిందూరం పుస్తకం పుస్తకావిష్కరణ



**కావలి పెన్ పవర్ – జూన్ 16**

కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ నందు కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రచయితలు ఉన్నం. వెంకటేశ్వర్లు-ఉషా దంపతులు రచించిన ‘సిందూరం’ పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు మరియు కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు వి. చెంచయ్య, ఎస్. స్వర్ణలత, బి. శ్రీదేవి, టి. పోతురాజు మాట్లాడుతూ కారల్ మార్క్స్ యొక్క ‘దాస్ క్యాపిటల్ ‘గ్రంధాన్ని కవిత్వ రూపము (పద్య రూపం)లో వ్రాయడమనేది ఒక సాహసోపేతమైన చర్యఅని రచయితలను అభినందించారు. ‘సిందూరం’ పుస్తకం మానవ పరిణామ క్రమంలో ధనిక, పేద వర్గాలు ఏ విధంగా ఉత్పన్నమైనాయో, శ్రమ దోపిడీ ఏ విధంగా జరిగిందో తదితర అంశాలన్నింటిని క్షుణ్ణంగా పద్య రూపంలో ముద్రించబడినదని తెలియజేశారు. కావున ఈ పుస్తకాన్ని ప్రజలకు అవగాహన నిమిత్తంమై ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేసినారు. కావలి పట్టణ జె వి వి ఉపాధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ బాధ్యులు కె. హరినారపరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, సెక్రటరి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి. సుబ్బారామశర్మ, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు జి. కళ్యాణి, యు టి ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి. వెంకటేశ్వర్లు, యు.టి.ఎఫ్. సీనియర్ నాయకులు పొన్నగంటి. మాధవ, అశోక్, జె. వి. వి. సంయుక్త కార్యదర్శులు శ్రీకర్ల. వెంకయ్య, సి. కల్లయ్య, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దిలీప్, బాబ్జి, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 100 మత్స్యకార కుటుంబాలు టిడిపిలో చేరిక

**చీరాల , పెన్ పవర్ జూన్ 16**

చీరాల క్యాంపు కార్యాలయం నందు వాడరేవు తెలుగుదేశం పార్టీ నాయకులు పిక్కి నారాయణ ఆధ్వర్యంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో 100 మత్స్యకార కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ పిక్కి సంతోష్ కుమార్, అప్పయ్య పిక్కి పిక్కి సత్తయ్య అప్పారావు సంతోషం ఏసుబాబు సూర్యారావు జగన్నాథం యేసు రత్నం రాజారావు చెల్లూరు నూకరాజు వారి అనుచరులు జాయిన్ అయ్యారు.



# హత్య కేసును ఛేదించిన రూరల్ సీఐ సుబ్బానాయుడు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 16:**

చిలకలూరిపేట : పల్నాడు జిల్లా, చిలకలూరిపేట రూరల్ పోలీసులు ఓ హత్య కేసును చాకచక్యంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. మృతుడు అసభ్యకరంగా మాట్లాడినందుకు కక్ష పెంచుకున్న నిందితుడు, కత్తితో పొడిచి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు వివరాలను చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సుబ్బానాయుడు వెల్లడించారు. పల్నాడు జిల్లా ఎస్పీ కె. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డీఎస్పీ కె. నాగేశ్వరరావు పర్యవేక్షణలో చేపట్టిన దర్యాప్తులో ఈ కేసును ఛేదించినట్లు పేర్కొన్నారు.

**కేసు వివరాలు:** యడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సి ఆర్. నెంబర్.57/2025 యు/ఎస్ 103(1) బి ఎన్ ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదుదారు వివరాలు:

రుని కులదీప్, భర్త జగన్నాథ్ కులదీప్, 35 సంవత్సరాలు, హరి కులం, స్వస్థలం ఖాటిగూడ, నబరంగ్‌పూర్, ఒడిశా రాష్ట్రం. ప్రస్తుతం శ్రీ మంజునాథ స్పిన్నింగ్ మిల్, తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం.

**ముద్దాయి వివరాలు:** మంగులు లంకా, తండ్రి ఆదీలంక, 25 సంవత్సరాలు, అలియా కులం, నివాసం బోలోసర గ్రామం, ముక్త మలసాహి మండలం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం. ప్రస్తుతం శ్రీ మంజునాథ స్పిన్నింగ్ మిల్, తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం.

**సంఘటన వివరాలు:** తిమ్మాపురం గ్రామంలోని శ్రీ మంజునాథ స్పిన్నింగ్



మిల్లులో సుమారు ఆరు నెలల నుండి పనిచేస్తున్న రుని జగన్నాథ్, ఆమె భర్త జగన్నాథ్ కులదీప్ తమ బంధువులు చనిపోవడంతో పిల్లలను తీసుకొని స్వగ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో, 2025 జూన్ 10వ తేదీన మంగులు లంకా రాత్రి తన స్నేహితులతో బయటకు వెళ్లి, రాత్రి సుమారు 11 గంటల సమయంలో క్వార్టర్స్‌కు తిరిగి వస్తుండగా, క్వార్టర్స్ బయట జగన్నాథ్ కులదీప్ కనిపించాడు. మంగులు లంకా జగన్నాథ్ కులదీప్‌ను పలకరించి, “నీ భార్య ఎప్పుడొస్తుంది?” అని అడిగాడు. దీనికి జగన్నాథ్ కులదీప్ కోపగించుకున్నాడు. మంగులు లంకా “ఎందుకు అలా కోపగించుకుంటున్నావు, నీ భార్య ఇంకా రాలేదా అనేగా నేను అడిగాను?” అనగా, జగన్నాథ్ కులదీప్ “ఇప్పటికి వారం రోజుల నుండి నా భార్య గురించి అడుగుతున్నావు, నా భార్య ఎప్పుడొస్తే నీకెందుకు?” అని అసభ్యకరంగా తిట్టినట్లు ముద్దాయి తెలిపాడు.దీంతో కోపం వచ్చిన మంగులు లంకా, “ప్రతిసారి నాపై ఇలానే కోప్పడుతున్నావు, ఈరోజు ఎలాగైనా నీ అంతు చూస్తాను” అని చెప్పి, జగన్నాథ్ కులదీప్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. తాను ఉంటున్న బి-బ్లాకు రూమ్ నంబర్ 32లోకి వెళ్లి కూరగాయలు కోసుకొనే స్టీల్ కత్తిని (దాకు) తీసుకొని తిరిగి జగన్నాథ్ కులదీప్ దగ్గరకు వచ్చాడు. మళ్లీ జగన్నాథ్ కులదీప్ మంగులు లంకాను చూసి “ఏరా మళ్లీ వచ్చావు” అంటూ తిట్టడం మొదలుపెట్టాడు. వెంటనే మంగులు లంకా, చంపాలనే ఉద్దేశ్యంతో తాను తెచ్చిన కత్తితో జగన్నాథ్ కులదీప్‌ను పొట్టలో పొడిచాడు. కత్తి అతని పొట్ట ఎడమవైపున లోపలికి దిగి రక్తగాయమైంది. ఆ తరువాత చికిత్స పొందుతూ జగన్నాథ్ కులదీప్ మరణించాడు.

**దర్యాప్తు మరియు అరెస్టు:** పల్నాడు జిల్లా ఎస్.పి. కె. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డీఎస్పీ కె. నాగేశ్వరరావు పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ సిఐ బి. సుబ్బా నాయుడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముద్దాయి ఆనవాలను గుర్తించి దర్యాప్తు చేశారు. యడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం, ఎస్.కె జేబీ కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద 2025 జూన్ 16వ తేది ఉదయం 11.00 గంటలకు ముద్దాయిని అరెస్టు చేయడమైనది.

ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సుబ్బా నాయుడు, యడ్లపాడు ఎస్.ఐ టి. శివరామకృష్ణ, మరియు సిబ్బందిని జిల్లా ఎస్.పి. అభినందించారు.

